# చెడు ప్రచారములు చూసి మోసపోకండి

ప్రియ సహోదరుడా! సహోదరీ! షలోం.

సాతాను వాడి అనుచరులు మన మూలపితరుడైన ఆదామునుండి కూడా అనేకమంది భక్తులను బాధలకు, హింసలకు, అవమానములకు గురిచేస్తూనే వచ్చాడు, వస్తున్నాడు. వాడి పనే అది. చెడు ప్రచారం ద్వారా యెలోహీం భక్తులను పడగొట్టడమే వాడి పని. బైబిల్లో ఎవరెవరిని ఎలా పడగొట్టాడో ఇప్పుడు మనం కొందరిని చూద్దాం.

1, మన మూలపితరుడైన ఆదామును పడగొట్టడానికి తన భార్య అయిన హవ్వను మోసగించాడు: ఆది 3:1-21, 1.తిమోతి 2:13,14.

2, నీతిమంతుడైన యోసేపును అల్లరి చేయడానికి పోతీఫర్ భార్యను ప్రేరేపించాడు: ఆది 39:2-23

3, రాజైన దావీదును ఎగతాళీ చేయడానికి తన భార్య అయిన మీకాలును ప్రేరేపించాడు: 2.సమూయేలు 6:20-23

4, ఎంతో మంచి భక్తుడైన యోబును నిందించడానికి తన భార్యను రెచ్చగొట్టాడు: యోబు 2:9

5, భలాఢ్యుడైన సంసోనును దెబ్బతీయడానికి దెలీలాను ఎరగా వేసాడు: న్యాయాధి 16:1-31

Isaac E. Kusuma

6, రాజైన ఆహాబును నాశనము చేయడానికి తన భార్య
అయిన యెజెబేలును ప్రేరేపించాడు: 1.రాజులు 21:25

7, అపోస్తులుడైన సౌలుకును-బర్నబాకును హింస కలుగజేయడానికి
భక్తి మర్యాదలు గల స్త్రీలను సాతాను ఉపయోగించాడు: అ. కార్య 13:50

స్త్రీలు మరీ ఎక్కువ బలహీనములైన ఘటములని (1.పేతురు 3:7) సాతాను బాగుగా ఎరిగి వారి ద్వారానే వాడి పని పూర్తి చేసుకుంటూ వెళ్ళిపోతున్నాడు. ఒక స్త్రీ అబద్ధం చెపితే గోడ కట్టినట్లు, మగాడు నిజం చెప్పినా అది తడికలా ఎందుకుంటుందంటే దాన్ని బట్టి మీరు అర్ధం చేసుకోండి. సాతాను ఆదినుండీ స్త్రీ ని వాడికి ఒక గొప్ప ఆయుధముగా ఉపయోగించుకుంటున్నాడు. స్త్రీల ద్వారా వల లేక ఉరి అమర్చడం సాతానుగాడి నైజం. గనుకనే సాతాను సంబంధులు స్త్రీల మీదనే కథలు నడుపుతూ ఉంటారు. దేవుని సంబంధి స్త్రీల విషయములో నదిలో పడవలా ఉంటాడు. వాళ్ళ మధ్యలోనే ఉన్నా వాళ్ళ విషయములో చాలా జాగ్రత్తగా ఉంటాడు.

ఉదాహరణకు: వ్యభిచార ప్రచారం ఉందనుకోండి అది ప్రాకినంత వేగంగా సువార్త ప్రచారం ప్రాకదు. ఎందుకంటే మూతిమీద మీసం రాని కుర్రకొంక దగ్గరనుండి ఒక గంటలో గోతిలోకి పోయే ముసలాడివరకు ఇది చాలా ఇంట్రస్టు అయిన సబ్జెక్ట్. ఇది ఎంత ఇష్టమైన ప్రచారమో మీకు చెప్పనక్కర్లేదు. భక్తిహీనులేంటి, భక్తిపరులేంటి, పిల్లలేంటి, పెద్దవాళ్ళేంటి ఒక్కరేంటి అందరూ సూపర్ గా ఈ చెడు ప్రచారములో మునిగిపోయి తేలుతూ ఉంటారు. అంత చక్కగా సాతాను వీళ్ళందరినీ వాడుకుంటూ ఉంటాడు. వీళ్ళంతా సాతాను గాడికి బానిసలే:

------- దేవుని సంఘాలను, యషువమెస్సీయ సమాజములను నాశనము చేయడానికి, ఆసమాజములనుండే కొద్దిగా వాక్యం తెలిసినవారిని + సమాజ పెద్దలను క్రూరమైన తోడేళ్ళుగా సాతానుగాడు మార్చి వారిని వాడి పనికొరకు వాడుకుంటాడు:
అ.కార్య 20:19,20.  2.పేతురు 2:1-2

Isaac E. Kusuma

------- భక్తిలో మంచిగా సాగే విశ్వాసులను చెఱపడానికి, అనేకులను కలవరపరచడానికి అదే సమాజములోనుండి బయటకుపోయి, తప్పుడు బోధలు బోధించేవారిని సాతానుడు ఎన్నుకుంటాడు: వాళ్ళ ద్వారా వాడి కోరిక తీర్చేసుకుంటాడు. వాళ్ళు కూడా వాడికే బాగా ఉపయోగపడతారు: అ.కార్య 15:24. గలతీ 1:6-9, 5:7-15

------- భక్తిగా ఉండేవాళ్ళ మీద నిందలు మోపి చెడువార్తలు పుట్టించడానికి కొంతమంది దుష్టులను సాతాను చక్కగా వాడుకుంటాడు:
నెహెమ్యా 6:10-14,19. మత్తయి 7:1-16. 5:7-15.

------- మనలను దూషించి మనపై మిట్టిపడడానికి శత్రువులను పగవారిని కాకుండా మనకు స్నేహితులుగా ఉన్నవారిని + మనకు పరిచయస్తులుగా ఉన్నవారిని ఒకే సమాజములో కలిసి దేవుడ్ని ఆరాధించినవారినే సాతాను ఎన్నుకుంటాడు: కీర్తనలు 55:12-14

------- మనకు కీడు చేయడానికి మనతోటిజతపనివాడ్నే మనకు విరోధంగా సాతాను ఎన్నుకుంటాడు: 2.తిమోతి 4:14-16

------- మనతో కలిసి భోజనము చేసినవారే, మనద్వారా మేలుపొందినవారే, వాళ్ళ మడం ఎత్తి మనలను తన్నుతారు: యోహాను 13:18. 1.సమూయేలు 25:7-12.

------- సహోదరులనబడినవారే సహోదరుల కొంపలు ముంచుతారు:
యిర్మీయా 9:4-6

------- ఇంకా చెప్పాలంటే మన ఇంటివారే మనకు శత్రువులుగా పనిచేస్తారు: మత్తయి 10:36.

వీళ్ళంతా సాతాను గాడ్ని నెగ్గిస్తారు కాని యెలోహీం అయిన యావెను నెగ్గించరు, నెగ్గించలేరు: ఒక ఆడదానికోసం, డబ్బుకోసం, పదవులకోసం, గర్వాన్ని అహాన్ని చంపుకోలేక, అసూయతో

Isaac E. Kusuma

లోలోపల కుమిలిపోతూ సాతానుకి బానిసలైపోతారు. ఇలాంటివాళ్ళు స్నేహానికి, ప్రేమకు విలువ ఇవ్వరు. పెద్ద చిన్న గౌరవము మర్యాద కూడా ఎరుగనివాళ్ళు వీళ్ళు. స్వార్థం అనేది ఎంటర్ అవ్వగానే అన్నీ మర్చిపోతారు.

ఇలాంటివాళ్ళు నూతనపర్చబడరు, వాళ్ల తప్పు వాళ్ళు తెలుసుకోరు, పశ్చాత్తపపడరు, ఎదుటివారిని పశ్చాత్తాపపడనివ్వరు. హెబ్రీ 6:4-8. జీవితములో మరళా ఎప్పుడు వారు కలవరు. యోహాను 6:66.

గనుక ఆత్మీయ జీవితం అంటే మీరు అనుకున్నంత సులువైనది ఏమీ కాదు. చాలా జాగ్రత్తగా ఆచి తూచి అడుగులు వేసుకుంటూ జీవించాలి.

**సదా యషువ మెస్సీయ పరిచర్యలో**

**మీ బ్రదర్: ఐజక్ ఇ. కుసుమ**

**సెల్: 98493 85038**

Isaac E. Kusuma